నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ

(వస్త్ర మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)

హౌజ్ ఖాస్, క్రొత్త ఢిల్లీ-110016, భారతదేశం

భారతదేశపు జాతీయ సైజింగ్ సర్వే-ఇండియా సైజ్ లో పాల్గొనుటకు సమ్మతి పత్రము

విశిష్ట స్కాను గుర్తింపు (ఐడి) ............................................

**పరిశోధనా అధ్యయనము గూర్చిసాధారణ విషయములు** - పరిశోధనా అధ్యయనము యొక్క ఉద్దేశ్యము ఒక ప్రత్యేక అంశము లేక సమస్య యొక్క అవగాహన సంపాదించుట కొరకై ఉన్నది. ఈ అధ్యయనములో పాల్గొను వారికి ఎట్టి వ్యక్తిగత ప్రయోజనపు హామీ లేదు. ఈ అధ్యయనములో పాల్గొనుట స్వచ్ఛందము మరియు పాల్గొనదలచిన వారు ఏ సమయములోనైనా ఎట్టి అపరాధ రుసుము లేకుండ విరమించ వచ్చును. ఈ సమ్మతి పత్రము మీరు ఇందులో పాల్గొనుటకు అవసరమైనటువంటి వివరములను తెలియజేయబడెను. తలపెట్టబడిన పరిశోధనను గూర్చిన ఎట్టి స్పష్టీకరణనైనను లేక సమాచారమునైనను కేంద్రమందున్న లేక పత్రములో ఇవ్వబడిన వ్యక్తులను అడిగి తెలుసుకొనుటకు పాల్గొనువారు హక్కు కలిగియున్నారు. భవిష్యత్తులో పాల్గొనువారు కోరినచో ఈ దస్తావేజుల యొక్క నకలు ఇవ్వబడును.

**ఇండియా సైజ్ యొక్క ఈ పరిశోధనా అధ్యయనము గూర్చిన నేపథ్యము** - భారత ప్రభుత్వపు వస్త్ర మంత్రిత్వ శాఖ, క్రొత్త ఢిల్లీ క్రింద పనిచేయుచున్న నేషనల్ ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, భారత దేశ జనాభా యొక్క శరీరపు కొలతల ఆధారముగా ధరించుటకు సిద్ధముగా ఉన్న వస్త్ర పరిశ్రమ కొరకు ఒక సమగ్ర ప్రమాణ పట్టికను తయారు చేయుటకు ఒక విస్తృత పరిశోధనా అధ్యనయనమును చేపట్టుచున్నది. ఇది 15 నుండి 65 సంవత్సరములు వరకు వయస్సున్న జనాభా శరీర కొలతల నమోదు శాస్త్ర సంబంధమైన సమాచారము సేకరింపబడు ఒక శాస్త్రీయ ప్రయోగము. అది శరీరము యొక్క మానవ శరీర కొలత నమోదు శాస్త్ర సంబంధమైన కొలతలను వెలికి తీయుటకు మనుష్యులకు క్షేమకరమైన 3-డి సంపూర్ణ శరీరము యొక్క స్కానర్ టెక్నాలజీని ఉపయోగించుచు ఇందులో పాల్గొను వారిని స్కాన్ సూట్లలో స్కాన్ చేయును. అంతే కాక సేకరించన సమాచారమును విశ్లేషించుట కొరకు జనాభా సంబంధిత సమాచారము కూడా సేకరించబడును.

**ఈ అధ్యయనము యొక్క ఉద్దేశము మరియు ప్రయోజనములు** - ఈ అధ్యయనము దుస్తుల సైజు కొలుచు పద్ధతులలోని అసమానతలు మరియు అసంబద్ధతలను చక్కబెట్టుటకు మరియు మరింత బాగుగా సరిపోవునట్లు దుస్తులను తయారుచేయుటకు మానవ శరీర కొలతల నమోదు శాస్త్ర సంబంధమైన అవలోకనము చేపట్టబడినది. దుస్తులతో పాటు, ఈ అధ్యయనము యొక్క పరిశోధనా ఫలితములు ఆటోమోటివ్, అంతరిక్ష, దేహధారుడ్యాది క్రీడలు, కళ, కంప్యూటరు మొదలైన వివిధ రంగములకు మరియు భారతీయ జనాభాకు బాగుగా సరిపోవు జీవనశైలికి అనుగుణముగా రూపకల్పన చేయబడిన దుస్తులను తయారు చేయవచ్చును.

Copyright © 2019 National Institute of Fashion Technology. All rights reserved.
This information cannot be circulated or used without prior approval of NIFT

**సమయము చేయవలసిన పనులు** - పాల్గొనుటకు అంగీకరించు వారు క్రింది వాటిని గమనించవలెను:

1. సర్వే యొక్క ప్రారంభ పరిచయములో పాల్గొనవలెను మరియు ఒక స్కాను గుర్తింపు (ఐడి) తీసుకొనవలెను (5 నిముషములు),
2. అధ్యయనములో పాల్గొనుటకు సమ్మతి పత్రమును చదివి అంగీకరించవలెను (5 నిముషములు),
3. సామాజిక జనాభా సంబంధమైన ప్రశ్నా పత్రమును పూర్తిచేయవలెను. ఐచ్ఛిక ప్రశ్నలకు జవాబిచ్చుట పాల్గొనువారి ఇష్టము అయినను పాల్గొను వారు సాధ్యమైనన్ని ఎక్కువ ప్రశ్నలకు జవాబివ్వవలెనని మా కోరిక. (గరిష్ఠముగా 10 నిమిషములు),
4. అవసరమైనచో కొంతమందికి కొలిచే టేపులతో మరియు స్టాడియో మీటరుతో శరీర కొలతలు తీసుకొనబడును (5 నిముషములు),
5. బాడీ స్కానరుకు చేరి ఉన్న డ్రెస్సింగ్ రూములో స్కానింగ్ సూటులోనికి మారి మరియు రెండు భంగిమలలో (1 కూర్చున్న మరియు 1 నిలుచున్న భంగిమలు) శరీరము స్కాన్ చేయబడనివ్వవలెను (15 నిముషములు) మరియు,
6. అసలు దుస్తుల లోనికి తిరిగి మారుట మరియు విడిచివెళ్ళుటకు ముందు ధన్యవాద పత్రమును తీసుకొనుట (5 నిముషములు).

స్కానింగ్ దుస్తులలో స్కాన్ సూట్లు ఉండును (పై భాగము మరియు క్రింది భాగము) వారు తగిన లోదుస్తులు ధరించి యుండని యెడల ఖచ్చితమైన శరీర కొలత వచ్చునట్లు తగినట్టి లోదుస్తులు ఇవ్వబడును. అట్లు ఇవ్వబడిన దుస్తులు నమ్మకముగా క్రొత్తవై యుండును మరియు ఒక్ జ్ఞాపకార్ధ బహుమతిగా ఇచ్చివేయబడును. స్కానరు యొక్క సాంకేతికత పాల్గొను వారి ఆరోగ్యమునకు ఎట్టి అపాయము కలిగించదు. ఆ విధముగా పాల్గొనువారు స్కాన్ చేయబడుదురు. పైన పేర్కొనిన పనులన్నీ ముగించుటకు తీసుకొనబడు సమయము 45 నిమిషములు.

**స్కానింగ్ ప్రక్రియలో అపాయములకు అవకాశము** - ఈ స్కాన్ సమయంలో అపాయముల అవకాశము కనిష్ఠము. ఈ సైజ్ స్ట్రీమ్ 3 డి బాడీ స్కానర్ పూర్తిగా మూల్యాంకనము చేయబడినది. హానికారము కాదని పరిగణింపబడినది. సురక్షా ప్రమాణ పత్రము కేంద్ర నిర్వాహకుని వద్ద ఉండును. దాని సమ్మతి పత్రముపై సంతకము చేయుటకు ముందు అడిగి పరీక్షించవచ్చును.

**గోప్యత** - ఈ అధ్యయనము ద్వారా సేకరించబడిన వ్యక్తిగత సమాచారము పూర్తి స్థాయిలో గోప్యముగా ఉంచబడును మరియు ఇతరులకు ఎన్నడును తెలియజేయబడదు. స్కాన్ చేయబడిన సమాచారము ప్రభుత్వము ఆమోదించిన క్లౌడ్ సేవలయందు మాత్రమే ఉంచబడును. ఈ సమాచారము బీగము వేయబడిన ఫైళ్ళలో భద్రముగా ఉంచబడును. గోప్యతను కాపాడుటకు, పాల్గొన్నవారి పేరు లేక గుర్తింపు ఎట్టి మౌఖిక లేక లిఖిత నివేదికలలోనూ వాడబడదు. ఈ ప్రాజెక్టులో భాగముగా సేకరింపబడిన సమాచారము ఎట్టి వ్యాపార సంబంధమైన

Copyright © 2019 National Institute of Fashion Technology. All rights reserved.
This information cannot be circulated or used without prior approval of NIFT

ఉద్దేశము కొరకు ఉపయోగించబడదు మరియు ప్రాజెక్టు పరిధిలో నిర్వచింపబడినట్టి ఉద్దేశము కొరకే ఉపయోగింపబడును.

**కృతజ్ఞతా సూచిక** - స్కాన్ సూటు ఒక జ్ఞాపకార్థ బహుమతిగా బహూకరింపబడును. అంతేకాక ఈ సర్వేలో పాల్గొనువారు 500/- రూపాయల వోచరు బహుమతిగా పొందుదురు. అది సంపూర్ణ ప్రక్రియ పూర్తియైన తరువాత మాత్రమే ఇవ్వబడును. పూర్తి అగుటకు ముందే అధ్యయనము నుండి ఉపసంహరించుకొనిన యెడల పాల్గొనువారు దేనికిని అర్హులు కారు.

**నిఫ్ట్ విధ్యార్థి మరియు ఉద్యోగులు** - ఈ అధ్యయనములో పాలుపొందుట, విద్యా సంబంధిత పాఠ్యక్రమము లేక ఉద్యోగమునకు సంబంధించినది కాదు. పాలుపొందుటకు అంగీకారము లేక తిరస్కారము గ్రేడ్స్ లేక అప్రైజల్స్ లేక ఉద్యోగముపై ఎట్టి ప్రభావము చూపవు.

**ఈ అధ్యయనము గూర్చి విచారణ** - విచారణ కొరకు india.size@nift.ac.in కు పంపించవచ్చును.

ప్రాజెక్ట్ ఇంఛార్జ్ - డా|| నూపుర్ ఆనంద్, ప్రొఫెసర్ నిఫ్ట్, ఢిల్లీ

ప్రాజెక్ట్ సహ-ఇంఛార్జ్ - డా|| మోనికా గుప్తా, ప్రొఫెసర్ నిఫ్ట్, ఢిల్లీ

| **పాల్గొను వారి వయస్సుల శ్రేణులను గమనించుము** | |
|---|---|
| 15-18 సంవత్సరముల వరకు | 18-65 సంవత్సరముల వరకు మరియు ఆ పైన |
| **పాల్గొనువారి పేరు**<br>________________________<br>**తల్లిదండ్రులు/ సంరక్షకుడు/ న్యాయ ప్రతినిధి**<br>________________________<br>**పాల్గొనువారి** తల్లిదండ్రుల/సంరక్షకుని/ న్యాయ ప్రతినిధి ఫోను నెంబరు<br>**పాల్గొనువారు**________________<br>త/సం/న్యాప్ర________________<br>స్వీయ/తల్లిదండ్రుల/సంరక్షకుని/ న్యాయ ప్రతినిధి యొక్క ఈ-మెయిల్<br>**పాల్గొనువారు**________________<br>త/సం/ న్యాప్ర________________<br>స్వీయ/తల్లిదండ్రుల/సంరక్షకుని/న్యాయ ప్రతినిధి యొక్క చిరునామా<br>**పాల్గొనువారు**________________<br>________________________<br>త/సం/న్యాప్ర________________ | **పాల్గొనువారి పేరు**<br>________________________<br>**పాల్గొనువారి** ఫోను నెంబరు<br>________________________<br>**పాల్గొనువారి** ఈ-మెయిల్<br>________________________<br>చిరునామా<br>________________________<br>________________________<br>సాక్షి పేరు (పాల్గొనువారు బలహీనులైన యెడల)<br>________________________<br>సాక్షి ఫోను నెంబరు ________________<br>సాక్షి ఈ-మెయిల్ ________________<br>సాక్షి చిరునామా ________________<br>________________________ |

Copyright © 2019 National Institute of Fashion Technology. All rights reserved.
This information cannot be circulated or used without prior approval of NIFT

| | |
|---|---|
| ____________________ | |
| చిన్న వయసు వారికి మౌఖిక సమ్మతి పత్రము చదివి వినిపించబడి మరియు అంగీకరించబడెను.<br>**చిన్న వయసున్న పాల్గొనువారి సంతకము**<br>____________________<br>తల్లిదండ్రుల/సంరక్షకుని/న్యాయ ప్రతినిధి సహ సంతకము<br>____________________<br>తేది ____________________ | **పాల్గొనువారి సంతకము**<br>____________________<br>పాల్గొను వారికి ప్రక్రియ సంపూర్ణముగాను సరిగాను వివరింపబడియున్నది. అతడు/ఆమె ఈ అధ్యయనములో స్వచ్ఛందముగా పాల్గొనుచున్నారు.<br>**సాక్షి సంతకము** (పాల్గొనువారు బలహీనులైన యెడల)<br>____________________<br>తేది ____________________ |

**పాల్గొనుటకు సమ్మతి**

- పై సమాచారమును నేను చదివి మౌఖికముగా వివరింపబడి మరియు అర్థము చేసికొనియున్నాను. ఈ పత్రము యొక్క ఒక నకలును అందుకునియున్నాను. ఇందులో పాల్గొనకుండటకు లేక ఏ సమయమందైనను ఎట్టి నష్టము లేకుండ పాల్గొనుట ఆపివేయుటకు నేను కోరవచ్చునని, అయితే నేను పాల్గొనని/విరమించిన యెడల నేను పొందు ప్రయోజనములు పోగొట్టుకొందునను గ్రహింపుతో ఈ అధ్యయనములో స్వచ్ఛందముగా పాల్గొనుటకు నేను సమ్మతించుచున్నాను.
- ఏదైన విచారణ నిమిత్తము ఇండియా సైజ్ జట్టు ద్వారా తిరిగి పరామర్శ చేయబడుటకు కూడా నేను సమ్మతించుచున్నాను.

పాల్గొనువారి సంతకము____________________ పాల్గొనువారి క్రమ సంఖ్య/స్కాన్ ఐడి ______________

కేంద్ర నిర్వహకుని సంతకము________________కేంద్రము__________పట్టణము________తేది_________

Copyright © 2019 National Institute of Fashion Technology. All rights reserved.
This information cannot be circulated or used without prior approval of NIFT

నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ

(వస్త్ర మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)

హౌజ్ ఖాస్, క్రొత్త ఢిల్లీ-110016, భారతదేశం

భారతదేశపు జాతీయ సైజింగ్ సర్వే-ఇండియా సైజ్ లో పాల్గొనుటకు సమ్మతి పత్రము

స్థలము/పట్టణము:

| పని | పూర్తియైనది | | కార్యనిర్వాహకుని సంతకము |
|---|---|---|---|
| బయోమెట్రిక్ | అవును | కాదు | |
| సామాజిక జానసంఖ్యాక సమాచారము సేకరణ | అవును | కాదు | |
| స్కాన్ సూటు ఇవ్వబడినది | అవును | కాదు | |
| 3 డి స్కానింగు | అవును | కాదు | |
| బహుమతి రశీదు | అవును | కాదు | |
| | | | |
| పాల్గొనువారి సంతకము | | | |

Copyright © 2019 National Institute of Fashion Technology. All rights reserved.
This information cannot be circulated or used without prior approval of NIFT